# ప్రేమ కథలు ప్రియకు

కె.వి.వి. సత్యనారాయణ రాజు

"అన్ని రకాల పాత్రలను పోషించి ప్రేక్షకులను మెప్పించడమే నా ధ్యేయమం!" అని తన నటనా జీవితంలో వీలైనపుడల్లా చెప్పే నటిగానీ నటుడుగానీ తమకు తెలియకుండానే ఒకే తరహా పాత్రలో నటించి నటుడు లేదా నటి ఈ తరహా పాత్రల్లోనే బాగా నటించే అవకాశముంద'ని మెజారిటీ ప్రేక్షకుల చేత అనిపింపజేసుకోవడం చెప్పుకోదగిన వింతేమీకాదు.

విద్యాధర్ రచనలు ప్రారంభించిన తొలి రోజుల్లో అతడి ధ్యేయం తన రచనలు అచ్చులో చూసుకోవడం. అచ్చు మోజు తీరాక అతడి ఆలోచన సమాజంలోని సమస్యల మీదకు మళ్ళింది.

అతడి ఆలోచనలలా మరలడానికి కారణం సమాజంలోని లోపాలెత్తి చూపించి వాటికి పరిష్కార మార్గాలు సూచించాలని అతడనుకోవడంకాక నలుగురిలోనూ గొప్ప రచయితగా కీర్తి తెచ్చుకోవాలన్న అతడి కాంక్షే అని చెప్పుకోవచ్చు.

కాని ఎంత ప్రయత్నించినా అతడు ప్రేమ కథల రచయితగానే పేరు తెచ్చుకోగలిగాడు.. రొమాంటిక్ హీరోగా పేరుపడిన నటుణ్ణి గూండా పాత్రల్లో ప్రేక్షకులు మెచ్చని విధంగానే ప్రేమ కథలు తప్ప మరే ఇతర రచనల నతడు చేసినా ఆశించినంత ఆదరణ లభించేదికాదు.

దానికితోడు పత్రికలూ ప్రచురణ సంస్థలూ కూడా అతడిని ప్రేమ కథలు వ్రాయమనే కోరడంతో తనకు తెలీకుండానే వాళ్ళక్కావలసిన విధంగా వ్రాయడంలో నిమగ్నమైపోయాడతడు.

అలా ఏకఛత్రాధిపత్యంగా ప్రేమ రచనల సామ్రాజ్యానేలుతున్న విద్యాధర్‌కు ఓ ప్రతిబంధకం ఏర్పడింది. ఆ అడ్డు ఓ అందమైన అమ్మాయి రూపేణా రావడంతో తన భవిష్యత్తేమిటో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందతడికి.

* * *

చురుకైన మంచి దస్తూరీ కలిగిన స్త్రీ లేదా పురుషుడు కావాలి. 'ఉద్యోగ బాధ్యత రచనలను ఫెయిర్ చేయడం! జీతం మరియు ఇతర వివరాలు వ్యక్తిగతంగా కలుసుకొని మాట్లాడవచ్చు."

దిన పత్రికలో వెలువడిన ఆ ప్రకటన మరోసారి చదువుకున్నాడు విద్యాధర్. గత అయిదారు నెలలుగా అతడికి ఖాళీ ఉండడంలేదు. ఇంచుమించుగా అన్ని పత్రికల్లోనూ అతడి రచనలు వస్తున్నాయి. రచనలు ప్రారంభించిన కొత్తల్లో తనేనాటికైనా బిజీ రైటర్ కాగలడా? అనే అనుమానం ఉండేదతడికి.

తాము వ్రాసిన కథలు తామే ఫెయిర్ చేసుకోలేనంత బిజీగా ఉండడంవల్లనే అసిస్టెంట్స్‌ను నియమించుకోవలసి వచ్చిందని కొందరు రచయితలు కొన్ని సందర్భాల్లో అన్నపుడతడు వాటిని నమ్మలేదు.

కానీ ఊపిరాడనంత బిజీ స్టేజ్‌కు చేరుకున్నాక తనూ ఓ అసిస్టెంట్‌ని ఏర్పాటు చేసుకుంటేనేగాని ప్రచురణ సంస్థలకూ పత్రికలకూ సమాధానం చెప్పుకోలేనని నిశ్చయించుకొని పత్రికా ప్రకటన ఇచ్చాడు.

సుమారు పదిరోజుల తర్వాత ఒక యువకుడతడి వద్దకు వచ్చాడు. బహుశ విద్యాధర్ కంటే రెండు మూడేళ్ళు చిన్నవాడై ఉండొచ్చు. వస్తూనే జేబులోంచి చిన్న పేపర్ కటింగ్ తీశాడు. విద్యాధర్ ఇచ్చిన ప్రకటన అది.

"కూర్చోండి" అన్నాడు విద్యాధర్.

అతను కూర్చోకుండానే " జీతం ఎంతిస్తారు?" అన్నాడు.

అంతలోనే తన తొందరపాటు తనకే కొట్టొచ్చినట్టుగా అనిపించిందేమో.

"సారీ..." అంటూ తనకుద్యోగం ఎంతవసరమో చెప్పాడు.

తన నిరుద్యోగం వలన ప్రేమ విషయంలో తనెన్ని సార్లు భంగపడ్డాడో వివరించాడు. ఇప్పుడు మీరీ ఉద్యోగం ఇస్తే మీ పేరు చెప్పుకొని నా ప్రేయసి మెళ్ళో మూడు ముళ్ళూ వేసేస్తానన్నాడు. కేవలం కథలు ఫెయిర్ చేయడమేకాకుండా గతంలో ప్రేమ విషయంలో తనకైన అనుభవాల సారాంశం అంతా మీరు చేయబోయే రచనలకుపయోగపడే అవకాశం ఉంది కాబట్టి, ఆలోచించి నాకెంత జీతం ఇస్తారో మీరే తేల్చుకోమన్నాడు.

అతడు చెప్పిందంతా విన్నాక రచనలు చేయడానికి తనకతడు సహకరిస్తాడో లేక తనే అతడికి అసిస్ట్ చేయాలో అర్థం కాలేదు విద్యాధర్‌కు.

ఆ మాట పైకి అనకుండా ముందురోజు తను వ్రాసిన కథలోంచి రెండు పేజీలు తీసి అతడికిచ్చి ఫెయిర్ చేయమన్నాడు.

అతడా కాగితాలందుకుంటూ "ప్స్... రిటెన్ టెస్ట్ దీనికీ తప్పలేదన్నమాట!" అన్నాడు.

పాపం ఉద్యోగం కోసం ఎన్ని రిటెన్ టెస్టులు వ్రాసి భంగపడ్డాడో అనిపించి అతడిమీద జాలి కలిగింది విద్యాధర్‌కు.

ఫెయిర్ చెయ్యడానికి రెండున్నర గంటలు పట్టిందా యువకుడికి. అతడందించిన కాగితాలు తీసుకొన్న విద్యాధర్‌కు ఏడవాలో నవ్వాలో అర్థం కాలేదు. ఎలిమెంటరీ స్కూలు విద్యార్థి లెవల్‌లో ఉందతడి చేతివ్రాత. పోనీ అదైనా అర్థమవుతోందా? అంటే తనువ్రాసిన రఫ్ కాపీ ఎన్నో రెట్లు నయమనిపించింది అంతకంటే.

విద్యాధర్ మొహంలోని భావాలు గమనిస్తూ అన్నాడా యువకుడు "ఈ మధ్య తెలుగు వ్రాయడం అలవాటు తప్పిపోయి అలా ఉంది. అయినా రైటింగ్ విషయంలో నన్ను మించిన వాళ్ళు లేరని నేనే చెప్పుకోవడం బావుండదనుకోండి, మీరే చూస్తారుగా?"

'మీరసలు ఈ ఉద్యోగానికే కాదు మరే ఉద్యోగానికీ పనికిరార'ని చెప్పాలనిపించింది విద్యాధర్‌కు. కానీ మోహమాటం అడ్డు రావడంతో "మీరు వెళ్ళండి తర్వాత నేను కబురు పంపిస్తాను" అంటూ అతడి అడ్రస్ తీసుకున్నాడు.

తరువాత నాలుగు రోజుల్లోనూ మరో ఏనమండుగురు వచ్చారు. వారిలో ఇద్దరు స్త్రీలు ఉన్నారు. వాళ్ళందర్నీ పరిశీలించాక అసిస్టెంట్‌ను నియమించుకునే కోరికకు నీళ్ళొదులు కున్నాడు విద్యాధర్.

నెల రోజుల తర్వాత ముందు గదిలో కూర్చుని వ్రాసుకొంటున్న విద్యాధర్ తలెత్తి చూశాడు అడుగుల చప్పుడు వినబడడంతో.

ఓ అమ్మాయి అతడున్న గది గుమ్మం బయట నిలబడి అడిగింది, " లోపలకు రావచ్చా?" ఆమె చెప్పుడూ చూసి

హీరోగా పేరుపడిన నటుణ్ణి గూండా పాత్రలో ప్రేక్షకులు మెచ్చని విధంగానే ప్రేమకథలు తప్ప మరే ఇతర రచనలనతడు చేసినా ఆదరణ లభించేదికాదు. ప్రేమ కథల రచయితగానే పేరు తెచ్చుకోగలిగాడు.

ఉండకపోవడంతో ఒక్క క్షణం ఏం మాట్లాడాలో తెలియక అప్రయత్నంగా తలూపాడు.

లోపలకు వస్తూనే తనను తాను పరిచయం చేసుకుందా అమ్మాయి. "నా పేరు కిన్నెర. ఈ ఊళ్ళోనే శ్రీరాంపురంలో ఉంది మా ఇల్లు. మీ రచనలు నాకు నచ్చుతాయి. నా దస్తూరీ వగైరా మీకు నచ్చితే మీ రచనలను ఫెయిర్ చేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు.



మీకు కావల్సిన విధంగా పరీక్ష చేసుకుని మీ నిర్ణయం చెపితే ఈ క్షణంనుంచి పని మొదలు పెడతాను" అంటూ చనువుగా కూర్చుంది అతడి ఎదురుగా.

తన రచనల్లోని కథానాయికలా కనిపించిందామె అతడి కళ్ళకు. దస్తూరీకి అందానికీ ఉన్న సారూప్యమేమిటో అవగతమయిందతడికి ఆమె మొహాన్నీ, తనందించిన పేపర్ మీద పొందికగా మరుగ్గా కదులుతోన్న ఆమె వేలి వేళ్ళను చూశాక.

* * *

కిన్నెర రోజూ అయిదున్నరకొచ్చేది ఫెయిర్ చేసిన కాగితాలివ్వడానికి. కాగితాలిచ్చేసి వెంటనే వెళ్ళిపోకుండా అతడితో చర్చించేది అప్పుడప్పుడూ.

క్రమంగా అతడి రచనలు కేవలం ఫెయిర్ చేయడమే కాకుండా సూచనలిచ్చి అతడి అనుమతితో వాటిని రచనల్లో జొప్పించేది.

ఆమె వచ్చాక అతడి ప్రాణానికి కొంచెం హాయిగా ఉండడంతో మరింత హాయినమభవించడం కోసం ఆమె నెదురుగా కూర్చోబెట్టుకుని రచనలు డిక్టేట్ చేయడం ప్రారంభించాడు.

రచనల విషయంలో సూచనలివ్వడంతో పాటు అతడికి అభిమానులు వ్రాసే ఉత్తరాలను చదివి వినిపించి ఆయా వ్యక్తులకు సమాధానం ఇవ్వడం కూడా నిత్యకృత్యమయింది ఆమెకు.

అతడికి ఉత్తరాలు వ్రాసే అభిమానుల్లో మగవాళ్ళకంటే ఆడవాళ్ళే ఎక్కువగా ఉండడం అతడికెలా ఉండేదో గానీ ఆమెకు మాత్రం చాలా ఆశ్చర్యంగా ఉండేది. కొన్ని ఉత్తరాలు చదవడానికే ఎంతో సిగ్గుపడిపోయేది ఆమె.

ఓ సారి ఒక ఉత్తరం చదువుతూ మధ్యలో ఆపుచేసింది ఆమె. కళ్ళు మూసుకుని తన్మయత్వంలో ఉన్న విద్యాధర్ "ఊ..." అన్నాడు ఆమె చదవడం ఆపుజేయడంతో.

తను ఊ కొట్టినా ఆమె వైపునుంచి రెస్పాన్స్ లేకపోవ లేకపోవడంతో కళ్ళు తెరుస్తూ అన్నాడు "చదువు, ఆపేశావేం...?"

ఆమె మొహం ఎర్రబడింది. కళ్ళు వాలిపోయాయి. మొహం మరో వైపుకు తిప్పుకుని తన చేతిలోని ఉత్తరాన్ని అతడి వైపు సాచింది.

ఆశ్చర్యాన్నుంచి కోలుకోకుండానే ఉత్తరం అందుకొన్న అతడి ఆశ్చర్యం ఎన్నో రెట్లు పెరిగింది ఆ ఉత్తరాన్ని సాంతం చదివాక.

అంతవరకు మీ రచనలంటే నా కెంతో ఇష్టం అని వ్రాసినవాళ్ళే తప్ప మీరంటే నా కిష్టమని వ్రాసినవాళ్ళెవరూ లేకపోవడంవల్లనే ఆ ఉత్తరం అతడికంత ఆశ్చర్యాన్ని కలుగజేసింది.

మీ రాసిన 'ప్రేమబాణం' నవల సూటిగా నా గుండెల్లో దిగబడిపోవడంతో నా మనసు గిలగిలాడి ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో మీకీ ఉత్తరం వ్రాయడం తప్పని సరైందని వ్రాసిందా వనిత.

అంతేకాకుండా మీరు సంధించిన బాణం నా గుండెల్లో ఉన్నంత వరకూ మరే వ్యక్తితోనూ జీవితం పంచుకోవడానికి నా మనసు నాకు సహకరించదనీ కనుక ఎంత త్వరగా నన్నీ బాధనుంచి తప్పించి మీదాన్ని చేసుకుంటారోననే విషయం మీకే వదిలి వేస్తున్నాని అంతవరకూ మీకోసం ఎదురు చూడడమేగాక వారానికో ఉత్తరం వ్రాస్తానని అందుకన్యథా భావించక నా హృదయపు లోతును కనుక్కునే ప్రయత్నం చేయమని మరీ మరీ కోరుతున్నానని వ్రాసింది.

తన ప్రేమనంత గాఢంగా వ్యక్తం చేసిన ఆ అమ్మాయి తన పేరుగానీ ఎడ్రస్‌గానీ ఎక్కడా వ్రాయలేదు.

తలెత్తి కిన్నెరవైపు చూశాడు విద్యాధర్. ఆమె దించిన తల ఇంకా ఎత్తలేదు. ఎర్రబడిన ఆమె బుగ్గలింకా మామూలు స్థితిని సంతరించుకోలేదు. వాలిన కనురెప్పలు పైకిలేపడానికామె మానసిక స్థితి సహకరించడం లేదు.

ఎప్పుడూ చలాకీగా ఉండే ఆమె అంతస్తబ్దుగా ఉండడంతో ఏం మాట్లాడాలో అర్థం కాలేదతడికి.

అతి కష్టం మీద గొంతు పెగిల్చి "కిన్నెరా..." అనగలిగాడు. చివ్వున తలెత్తిందామె. ఆమె కళ్ళలో సిగ్గుకోసం వెదికినా అతడికి ఆశాభంగమే కలిగింది. అతడెన్నడూ చూడని అసూయ కదలాడిందామె కనురెప్పల మాటున.

ముక్కుపుటాలదిరి ఆమె పెట్టుకున్న ముక్కుపుడక అందుకనుగుణంగా కంపించి కిటికీలోంచి వాలుగా పడిన సూర్యకిరణాల వెలుగులో ఉండుండి లయబద్ధంగా మెరుస్తోంది.



టైపిస్ట్

"చూడు తల్లీ! టైపింగ్‌లో బాగా ఇంప్రూవ్ అయావ్. ఆరు తప్పులే వచ్చాయి" కళ్ళజోడు సరిచేసుకుంటూ బాస్ చెప్పాడు టైపిస్ట్‌తో.


"నిఝంగానా సార్!?" ఇంతముఖం చేస్కుని చూస్తూ అన్నది.

"సర్లే. ఇప్పుడు రెండో లైన్ దిద్దుతా మాద్దువ్ గానీ" టైపింగ్ లెటర్ వంక చూస్తూ చెప్పాడు.

ఆరెల్. లావణ్య (సికింద్రాబాద్)


రుబ్బుడు రోలు రుబ్బుడు రోలే "

ఐనప్పటికీ మీరు క్రొత్త సిపిసి ప్రీమియర్
వెట్ గ్రైండరును యింతవరకు చూచి వుండలేదు గదా




తిన్నని విధమైన గ్రైండరు

మీరు చెప్పేది ఒక విధంగా నిజమే కూడా—మూడు వంతుల వెట్ గ్రైండర్లలో, పిండి రుబ్బితే, రుబ్బుడు రోలులో రుబ్బిన మాదిరిగా రాదు – సిపిసి ప్రీమియర్‌లో తప్పించి.

అతి పరామరికతో తయారు చేయబడ్డ యిది, మీ సకల విధములైన అవశ్యకతలను దృష్టిలో వుంచుకొని రూపొందించబడింది.

బాగా ఎక్కువ బరువును భరించగల శక్తివంతమైన బాల్ బేరింగు, సులువుగా కక్కు అరిగిపోని దారుఢ్యమైన రుబ్బుడు పత్రం, దీర్ఘకాలం సేవ చేయ ఆదాయకరమైన సిపిసి ప్రీమియర్ మోటారు, దృఢమైన ఎవర్‌సిల్వర్ చేసిన్, క్రోమియం పూత పూయబడిన భాగములు, సులువుగా శుభ్రం చేసుకొనేందుకు అందమైన బాడీ, కదలకుండా నిశ్చలంగా వుండగలందులకు గొట్టములతో నిర్మించబడ్డ కాళ్ళు, వీనిని పొందివున్నవి సిపిసి ప్రీమియర్ గ్రైండర్లు



వంచే విధమైన గ్రైండరు

వీటన్నిటికన్నా మిన్నగా: ఒక సంవత్సరం గ్యారంటీ.

కోయంబత్తూరు, మద్రాసు, మదురై, తిరుచ్చి, విల్లుపురం, కొచ్చిన్, చిత్తూరు, సికిందరాబాదు, బెంగుళూరు మొదలగు పట్టణాలలో గల మా కంపెనీ శాఖలలోనూ, మరితర ప్రాంతములలో మాచే అంగీకరించబడ్డ వ్యాపారులందరి వద్ద లభించగలవు.

సిపిసి ప్రీమియర్

నూతన వసతులు, పురాతన పద్ధతులు సమన్వయంగా ఒనగూడినవి.

సిపిసి (పి) లిట్

కోయంబత్తూరు-641 030.

OBM-9365 TG

మంచి వెట్ గ్రైండర్ ఎంచుకోవడం ఎలాగో మా కరపత్రం తెలుపుతుంది. మాకు రాయండి. ఉచితంగా పంపిస్తాం.



### సెలక్షన్

తన కూతురి పెళ్ళికి, ఓ కళ్ళ డాక్టరు, ఓ పళ్ళ డాక్టర్‌లను చూసి చివరకు డెంటిస్టును సెలక్ట్ చేశాడు పరమానందరావు.

"అదేమిటండీ? ఆ కళ్ళ డాక్టరే బాగున్నాడు కదా," అడిగింది భార్య.

"పిచ్చి మొహమా! మనిషికి రెండేకళ్ళు ఉంటాయి. పళ్ళు ముప్పై రెండు ఉంటాయి కదా! కాబట్టే డెటిస్టుకు బిజినెస్ ఎక్కువ ఉంటుంది!" సమాధానమిచ్చాడు పరమానందరావు.

—జోకర్ (హైద్రాబాద్)

ఆ పరిస్థితిలో సంభాషణ కొనసాగించడం మంచిది కాదని రచనల ద్వారా అతడు సంపాదించిన అనుభవం వ ల్ల అతడి కనిపించిందేమో "ఈ రోజుకింకేం వద్దు కిన్నెరా... మళ్లీ రేపు కలుసుకుందాం" అన్నాడు.

ఆ మాటకోసమే ఎదురు చూస్తున్న దానిలా లేచి నిలబడి రోజూలా ' వెళ్ళొస్తానని' చెప్పకుండ విసవిసా ఆ గదిలోంచి నడిచి వెళ్ళిపోయిందామె.

'నన్ను పంపించేసి ఆ ఉత్తరం తీరిగ్గా చదువుకొని మురిసి పోదామనుకుంటున్నావు కాబోలు' అని ఆమె భావించినట్టుగా అనిపించిందతడికి, తను వెళ్ళమన్న వెంటనే ఆమె వెళ్ళి పోవడంతో.

నిజమే మరి ఒక వేళ ఆమె నిజంగా అలా అనుకున్నా తప్పేమీ ఉండబోదు. ఆమెకు మాత్రం ఏం తక్కువ? తనకుత్తరం వ్రాసిన అతిన ఎలా ఉంటుందో తనకు తెలియదుగానీ కిన్నెర మాత్రం అందగత్తెల్లోనే లెక్క.

తను నిత్యం కలసి మెలిసి ఉండే యువకుడికి మరో స్త్రీ నిన్ను ప్రేమిస్తున్నానని ప్రేమంతా గుప్పించిరాస్తే తనకతడి మీద అంతవరకూ ఏ భావమూ లేకపోయినా ఆ పరిస్థితుల్లో చిన్నబుచ్చుకోవడం ఏ. అమ్మాయికైనా సహజమేనేమో? అందులోనూ ఆమె పెళ్ళి కాని యువతి.

కిన్నెర మనసులో ఏముందో తెలియకపోయినా ఆమె పరిస్థితికి మనస్ఫూర్తిగా జాలిపడ్డాడు విద్యాధర్.

* * *

తరువాత క్రమం తప్పకుండా వారానికో ఉత్తరం వ చ్చేదతడికి ఆమెనుంచి. క్రిందటిసారి కలిగిన అనుభవం గుర్తుండడంతో ఆ తర్వాత అభిమానులు వ్రాసిన ఉత్తరాలు ఆమె చేత చదివింపజేసే పొరపాటు చేయకుండా జాగ్రత్తపడ్డాడు విద్యాధర్.

కాని ఉత్తరాల ప్రేయసి ఉత్తరాలతడికెంత సంతోషాన్ని కలిగిస్తున్నాయో అంతకు పదిరెట్లు ఆకర్షణ పెరిగిందతడికి కిన్నెర మీద.

ఆ తరువాతెన్నడూ ఆ విషయం ఆమె ఎత్తకపోడం అందుకో కారణం కావచ్చు. ఆ విషయం గురించి ఆమె తననడిగితే బావుణ్ణని అనిపించేదతడికి. కానీ అదేమాట ఆమెతో ఎలా అనగలడు?

మామూలుగా తనపని తాను చేసుకుపోయే కిన్నెర ఓ రోజు అతణ్ణే ఎక్కువ బాధపెట్ట కూడదనుకుందేమో నవ్వు మొహాన్నపులుముకొని అడిగింది-

" మీ ప్రేమాయణం ఎంతవరకు వచ్చింది?"

విద్యాధర్ గుండె ఒక్క క్షణం ఆగి తిరిగి కొట్టుకొంది. ఓ అందమైన అమ్మాయి ఓ యువకుణ్ణి అతడి ప్రేమ గురించి అడుగుతోందనే భావన అతడి హృదయపు ఉద్వేగాన్ని పెంచింది.

"బహుశా త్వరలోనే పెళ్ళి చేసకుంటానేమో?" అన్నాడు.

ఆమె కళ్ళు విచ్చుకున్నాయి. "ఎవర్ని?" అని అడిగిందామె.

ఇక తట్టుకోలేక పోయాడు విద్యాధర్. ఆమె దగ్గరగానడిచి రెండు చేతుల మధ్యా ఆమె మొహాన్ని ఇరికించి "ఇంకెవర్ని ఈ బంగారు బొమ్మనే?" అన్నాడు. ఆమె అతణ్ణే వదిలించుకుంటూ అంది "పాపం! మీ ప్రేయసి బాధపడదూ?"

"ఎదురుగా ఉన్న ప్రేయసిని వదిలిపెట్టి తన ఉనికిని కూడా తెలియజేయడానికిష్టపడని అభాగ్యురాలి గురించి ఆలోచించడానికి నేను వెర్రి వాడిని కాదు" అన్నాడు.

"ఆహా! అయితే మరో ఆడది మనసుపడిన మగాణ్ణి చేసుకోవడానికి నాకంటే తెలివి తక్కువ వాళ్ళెవరూ మీకు దొరకలేదా?" అందామె అతణ్ణి కవ్విస్తూ.

"ఏమో అదంతా నాకు తెలియదు. అయినా నా మనసులో ఏముందో తెలుసుకోకుండా నన్నెంత మందో ప్రేమిస్తూ ఉండొచ్చు. అంతమాత్రాన నన్ను ప్రేమ కథలు రాయకుండా ఆపగలిగే హక్కు ఎవరికుంది?" అన్నాడు.

"నాకుంది" అందామె.

ఆశ్చర్యంగా చూసిన అతడితో తిరిగి "అవును మీరు ప్రేమ కథలు వ్రాయడం వల్లనే అంత ధయిర్యంగా మీతో పరిచయం లేకపోయినా మీకుత్తరాలు వ్రాయగలిగింది అమ్మె. ఇంకా ముమ్మందు ఎంతమంది ప్రేమ వలక బోస్తారో?

ఈ ఒక్కసారికి ఈ విషయం మర్చిపోగలను. కానీ మనిద్దరి పెళ్ళి అయ్యాక కూడా మీరిలాగే ప్రేమ కథలు రాస్తే ఊరుకోను. ఆ షరతుకు మీరొప్పుకుంటేనే మీతో పెళ్ళికి నేను సిద్ధపడగలను" అంది కిన్నెర.

'పెళ్ళయ్యాక ఆమెను ఒప్పించవచ్చు అనుకున్నాడేమో అప్పుడేమీ మాట్లాడలేదు విద్యాధర్.

* * *

కానీ అతని ఊహకు భిన్నంగా పెళ్ళయ్యాక అదే విషయం రోజూ హెచ్చరించేదతణ్ణి.

తత్ఫలితంగా రొమాన్సుని ప్రేమను కేవలం భార్యకే పరిమితంచేయక తప్పలేదతడికి.

తన ఉత్తరాల ప్రేయసీ కిన్నెరా ఒకరేననే విషయం అతడికేనాటికీ తెలిసే అవకాశం లేదు. అందుకే అతడిహ ముందు ప్రేమకథలు వ్రాయడు.



*

